www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 31, డిసెంబర్ 2024

పేజీలు: 04



# తెలంగాణలో గిరిజన విద్యపై సదస్సు



## పాల్గొన్న ప్రొఫెసర్లు, మేధావులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్–డిసెంబర్ 30:

తెలంగాణ గిరిజన అభివృద్ధి అధ్యయన సంస్థ ఐటీడీఎస్,బిఆర్ విఆర్ఆర్ ఉమెన్స్ కాలేజ్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సంయుక్తంగా తెలంగాణలో గిరిజన విద్య, ప్రస్తుత స్థితి,సవాళ్లు,విధాన పరిష్కారాలు అనే ఒక రోజు సదస్సును హైదరాబాద్‌లోని మాదాపాటి హనుమంతరావు గర్ల్స్ హై స్కూల్ క్యాంపస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ వి.ఎం.మానోహర్ ప్రసాద్, సీనియర్ అకాడెమిషియన్ ప్రొఫెసర్ ఎం.గోపీనాథ్ రెడ్డి, ఐటీడిఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.శివా రెడ్డి,ఐటీడిఎస్ సెక్రటరీ డాక్టర్ వి.మల్లికార్జున నాయక్, అదనపు డైరెక్టర్ వి.సర్వేశ్వర రెడ్డి, ప్రొఫెసర్, ఎమ్మెల్సీ ఎం.కొదండరాం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలసీ నిర్ణేతలు, విద్యావేత్తలు మరియు ఇతర భాగస్వామ్యులకు తెలంగాణలో గిరిజన విద్యను మెరుగుపరచడానికి సవాళ్లు మరియు అవకాశాలపై చర్చించడానికి ఒక వేదికగా నిలిచింది. ఈ సమావేశానికి సీనియర్ అకాడెమిషియన్ ప్రొఫెసర్ ఎం.గోపీనాథ్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించి, గిరిజన సమాజాల కోసం సమగ్ర విద్యా విధానాల ప్రాముఖ్యతను ప్రస్తావించారు. అనంతరం ఐటీడిఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.శివారెడ్డి మాట్లాడుతూ గిరిజన విద్య యొక్క ప్రస్తుత స్థితిపై సవివరమైన విశ్లేషణను అందించి, ప్రధాన సవాళ్లను హైలైట్ చేసి, ప్రాయోగిక పరిష్కారాలను సూచించారు. ఈ సందర్భంగా ఐటీడిఎస్ సెక్రటరీ డాక్టర్ వి.మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ గ్రామ స్థాయి భాగస్వామ్యం,గిరిజన ప్రాంతాల్లో విద్యా మిగతా 2లో..



# 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–డిసెంబర్ 30:

అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాల రేషన్ బియ్యం పట్టుపడిన సంఘటన మండల పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దయ్యంబండ తండాకు చెందిన మడోతు కళ్యాణ్, మడోతు వినోద్లు మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని పలు గ్రామాల్లో మిగతా 2లో..

# విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించేందుకు కృషి చేయాలి

- ఐటీడీఏ ప్లేయిన్ ఏరియాలోని ఐసిటీ, ప్రధానోపాధ్యాయులకు కంప్యూటర్ ట్రైనింగ్ వర్క్‌షాప్
- డిటిడిఓ ఎమ్ ఫిరంగి, మైండ్ స్పార్క్ మేనేజర్ వికాస్ ఓవర్ ముఖ్యఅతిథి
- మైండ్ స్పార్క్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ బోధన

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఆర్.భరత్)–డిసెంబర్ 30:

తెలంగాణలోని ఐటిడిఏ ప్లేయిన్ ఏరియాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉన్న మిగతా 2లో..



# విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించేందుకు కృషిచేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఐసిటి మరియు ప్రధానోపాధ్యాయులకు మైండ్ స్పార్క్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ వర్క్ షాప్‌ను నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో నాగర్ కర్నూలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఏం ఫిరంగి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలోని గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొం దించే విధంగా మైండ్ స్పార్క్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రతి ఆశ్రమ పాఠశాలలో (ఐసిటి) కంప్యూటర్ ల్యాబ్ ఇన్స్ట్రక్టర్‌లను స్వయంగా నియమించడం జరిగినది. గిరిజన విద్యార్థులు కంప్యూటర్ యుగము అందుపుచ్చుకునే విధంగా ఉండాలని ఉద్దేశ్యముతో మైండ్ స్పార్క్ సంస్థ వారు ఈ విప్లాత్మకమైన నిర్ణయము తీసుకున్నట్టు మైండ్ స్పార్క్ మేనేజర్ వికాస్ ఓవర్ తెలిపారు. అదేవిధంగా సోమవారం రోజున తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సహకారముతో ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ తరపున ఐసిటిల కు కంప్యూటర్ ట్రైనింగ్ వర్క్ షాప్‌ను ఎంతో విప్లమాత్మకంగా నిర్వహించడం జరిగినది. ఏ ట్రైనింగ్ వర్క్ షాప్ గిరిజన సంక్షేమశాఖ ఉన్నంత అధికారుల ఆదేశాలతో నాగర్ కర్నూలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.ఫిరంగి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ కంప్యూటర్ ట్రైనింగ్ వర్క్ షాప్ కు ప్లెయిన్ ఏరియా ఐటిడిఏలోని 48పాఠశాలల నుండి మొత్తం 86మంది ఈ కంప్యూటర్ ట్రైనింగ్ వర్క్ షాప్‌ను సద్వినియోగం చేసుకోవడం జరిగినది ఏ కంప్యూటర్ ట్రైనింగ్ వర్క్ షాప్ ప్రాముఖ్యత గురించి మైండ్ స్పార్క్ మేనేజర్ వికాస్ ఓవర్ నేటితరం పిల్లల కోసం దాన్ని ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ యొక్క వర్క్ షాపు ఉద్దేశించి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చందన మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఐసిటీలను తీసుకోవడమేనక ఉన్న ఉద్దేశము మరియు వారి సహకారంతో విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడంలో ఇది ఒక అద్భుతమైన అవకాశమనే ప్రశంసించారు అలాగే మైనస్ పార్క్ ప్రోగ్రాం యొక్క ప్రాముఖ్యత నేటితరం పిల్లల కోసం ఐటీడీఏ ప్లేన్ ఏరియా లోని ఇతర పాఠశాలకు మైన్స్ పార్కును విస్తరించవలసిన అవసరమని మరియు ఈ విజ్ఞత కార్యక్రమాన్ని విస్తృతం చేయడానికి తన తిరుగులేని మద్దతును అందించారు ప్రస్తుత కాలంలో ఖరీదైన ఎడ్ టెక్ సాధనలతో పోలిస్తే మైన్స్ పార్క్ యొక్క ప్రభావాన్ని హైలెట్ చేస్తూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మరియు దాని సామర్థ్యాన్ని పెంచుకోవాలని ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఐసిటి మరియు ప్రధానోపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడే ఈ కార్యక్రమం అని ఇలాంటివి మరి అన్ని వర్క్ షాప్ లో కార్యక్రమాలు జరపాలని కోరుతూ ఇఇ మైన్ స్పార్క్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా ఏటీడీఓ యాదమ్మ, నల్లగొండ జిల్లా ఏటీడీఓ శ్రీనివాసులు, రంగారెడ్డి ఎటిడిఓ వెంకటయ్య, నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఈవో పి శంకర్ నాయక్, నాగర్ కర్నూలు జిల్లా ఏసీఎంఓ డి తిరుపతయ్య, నల్లగొండ ఎస్ఎంఓ డివి నాయక్, అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు మేకల లింగస్వామి, ముత్యాలు, తిరుపతయ్య, చంద్రశేఖర్, ఆంజనేయులు రాజేశ్వరి లక్ష్మణ్ సీనయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో గిరిజన విద్యపై సదస్సు..

(మొదటిపేజీ తరువాయి..)

ఫలితాలను మెరుగుపరచడానికి స్థిరమైన వ్యూహాల అవసరాన్ని ఉందని తెలియజేశారు. ప్రొఫెసర్, ఎమ్మెల్సీ ఎం. కొదండరాం గిరిజన సమాజాల సాధికారతలో విద్య యొక్క పాత్రపై ప్రేరణాత్మక ప్రసంగంతో సదస్సును ప్రారంభించారు.మాజీ ఐఏఎస్ వి.ఎం.మానోహర్ ప్రసాద్ మాట్లాడుతూ దూర ప్రాంత గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రాప్తిని మెరుగుపరచడంపై తన పరిపాలనా అనుభవాలను పంచుకున్నారు. అదనపు డైరెక్టర్ వి. సర్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ విభాగం, ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రాముఖ్యతపై చర్చించారు. సదస్సులో పాఠ్యాంశాల నవీకరణ,డిజిటల్ విద్యా సాధనాలు మరియు గిరిజన విద్యను మెరుగుపరచడానికి సామర్థ్య నిర్మాణంపై చర్చలు జరిగాయి. కార్యక్రమంలోపాల్గొన్న వారు భవిష్యత్తులో గిరిజన విద్యను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ప్రాజెక్టుల కోసం సహకార అవకాశాలను అన్వేషించారు. అదనపు సమాచారం కోసం తెలంగాణ ఐటిడిఎస్ సెక్రెటరీ డాక్టర్ వి. మల్లికార్జున్ నాయక్ ను సంప్రదించాలని తెలియజేశారు.

# 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

(మొదటిపేజీ తరువాయి..)

రూ.80వేల విలువ చేసే 40 క్వింటాలు రేషన్ బియ్యాన్ని సేకరించి కొనుగోలు చేసి నిల్వ చేశారు. ఏదైన వాహనాన్ని కిరాయికి తీసుకొని హైదరాబాద్కు తరలించేందుకు సిద్ధమయ్యారు. నమ్మదగిన సమాచారం మేరకు అట్టి బియ్యాన్ని పట్టుకున్నారు. రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మంచి మనసు చాటుకున్న డిగ్రీ బ్యాచ్ మిత్రులు

## చనిపోయిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 30:

తొర్రూరు సమత డిగ్రీ కాలేజ్‌లో (2007-2010 బ్యాచ్) మూడు సంవ్సరాలు కలసి చదువుకు న్నారు. తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో చనిపోయాడు. అతను.. పెద్దవంగర మండలం, ఉప్పరగూడెం గ్రామ కారోబార్ గా పనిచేస్తున్న రవి, నాలుగు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా చనిపోయాడు. మృతుడు రవికి రెండు సంవ్సరాల పాప, మూడు నెలల బాబు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రవి చనిపోయాడని తెలిసి చలించిపోయిన డిగ్రీ స్నేహితులు సహృదయంతో రవి కుటుంబానికి 10,000 రూ" ఆర్థిక సహాయం చేసి మంచి మనసు చాటుకున్నారు.



# రసభసగా కొనసాగిన బోర్డు సమావేశం






## ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల బోర్డు సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 30:**

సికింద్రాబాద్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో, బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ నంజుందేశ్వర అధ్యక్షతన, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ సమక్షంలో, బోర్డు సమావేశం జరిగింది. కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తలేదని, కేంద్రం నుంచి బోర్డుకి రావలసిన బకాయిలు తీసుకురావడం లేదని, బోర్డు సమావేశం రసభసగా కొనసాగింది. ఈ సమావేశంలో రాజీవ్ రహదారి, నాగ్ పూర్ జాతీయ రహదారిపై నిర్మించబోయే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 200 మీటర్ల కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ బోర్డు ఆమోదం తెలిపింది. హెచ్ఎండిఏ కు చెందిన అధికారులు సైతం బోర్డు సమావేశంలో పాల్గొని ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ నమూనా లపై చర్చించి కంటోన్మెంట్ అధికారులకు వివరించారు. ఇప్పటికే రక్షణ శాఖ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిందని, ప్రైవేట్ స్థలాలను కుదించే అవకాశం లేదని స్పష్టం చేశారు. రహదారికి ఇరువైపులా ఉండే వ్యాపార సముదాయాలు నివాస ప్రాంతాల విషయంలో ఉన్నత అధికారులతో సంప్రదించి ముందుకు వెళతామని చెప్పారు.. కంటోన్మెంట్లో నీటి బకాయిలకు సంబంధించి పది శాతం రాయితీ ఇవ్వడంతో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని మరో నెల రోజులపాటు నీటి బకాయిల రాయితీని పొడిగిస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం మాజీ ప్రధాని తీవ్రంగత నేత మన్మోహన్ సింగ్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షులు, సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే శ్రీ గణేష్, మెంబర్ రామకృష్ణ లు కంటోన్మెంట్ లోని సఫాయి కార్మికులకు నూతన సేఫ్టీ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికలు నిర్వహించాలని వినతి

### ఒకరి స్వార్థం వలన అభివృద్ధి జరగకపోవడం దుర్మార్గం.

### ఐ ఆల్ పార్టీ జేఏసీ నేతలు డిమాండ్.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 30:**



గత 10 ఏళ్లుగా కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికలు జరగకుండా, బోర్డు నామినేటెడ్ సభ్యుడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు అన్నారు. ఆల్ పార్టీ జేఏసీ నేతలు కలిసి కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ నందీశ్వర్, బోర్డు సీఈవో మధుకర్ నాయక్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ లకు వినతి పత్రాలను ఇచ్చి తక్షణమే కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ఐదు ఏళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహిస్తారని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు కేంద్రంలోని కీలక వ్యక్తులతో చేతులు కలిపి ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బోర్డు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్నికలు జరిగే విధంగా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆల్ పార్టీ జేఏసీ సభ్యులు తేలుకుంట సతీష్ గుప్తా, జయ, భానుక మల్లికార్జున్, ఉత్తరయ్య, మహమ్మద్ యాసీన్, నాగినేని సరిత, సంతోష్ యాదవ్, బొట్టు ప్రభాకర్, బాల్ రాజ్ యాదవ్, హైదర్, నర్సింగ్ రావు, ఇటుక గోపి మాదిగ, ఆఫ్రఫ్, జేఏసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గ ఆలయంలో అమావాస్య అన్నదానాలు

### ఉదయం నుంచి అమ్మవారికి హెూమం అభిషేకాలతో ప్రత్యేక పూజలు.

### రిటైల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్కల సత్యనారాయణ.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 30:**

అమావాస్యను పురస్కరించుకొని బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఆలయ కమిటీ చైర్మన్, రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ తెలిపారు. ఉదయం హెూమం, అభిషేకాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, భక్తులకు అమావాస్యలు పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మక్కల సత్యనారాయణ మాట్లాడుతూ... శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి అమావాస్యకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాదం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శకుంతల, సుధాకర్ ప్రమాణ స్వీకారం



### – స్థానిక ఎన్నికల్లో పద్మశాలీలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 30**

తెలంగాణ చేనేత ఐక్యవేదిక నూతన కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని హయత్ నగర్ లోని ధనుంజయ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీరమోహన్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అచ్చంపేట పట్టణానికి చెందిన దాసుపత్రి శకుంతల, గంజి సుధాకర్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆనంద భాస్కర్ మాట్లాడుతూ చేనేతల అమ్మకాలకు, నేత కుటుంబ సభ్యుల అభివృద్ధికి కమిటీ సభ్యులు అందరూ కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించి చేనేత కుటుంబాలకు బాసటగా నిలవాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు శకుంతల, సుధాకర్ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని, రానున్న ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తమ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కి, జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం ఉపాధ్యక్షులు గంజి నిర్మల, కార్యదర్శి ఇమ్మడి రాజేశ్వరి పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శంకర్ ను సన్మానించిన.. రాగిరి మోహన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

మల్లాపూర్ అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కర్రె శంకర్ మరియు కమిటీ సభ్యులను బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల పదవి కాలంలో దిగ్విజయంగా కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా మీరు చేపట్టే కార్యక్రమాలకు నా సాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోగుల వెంకటరమణారెడ్డి, ఎర్రం శ్రీనివాసరెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, విష్ణు, అమరేందర్ రావు, నరేందర్, గణేష్, లక్ష్మణ్, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు అర్థరహితం



కేసముద్రం(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30

కేంద్ర హూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుషిత వ్యాఖ్యలను ఐక్య కమ్యూనిస్టు పార్టీలు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు..సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు మార్తినేని పాపారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, ఎం సి పి ఐ నాయకులు మరి పెల్లి మొగిలి మాట్లాడుతూ..రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే అగౌరవపరిచే వ్యాకలి చేయడం ఆయన హోదాకు తగదు. ఇది దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీయటమే. అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం విచారకరం ఈ వ్యాఖ్యల పట్ల రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర నాయకులు, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అమిత్ షా అక్షరమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 30న జరిగే దేశవ్యాపిత నిరసన కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో పార్టీల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోడం వెంకటేశ్వర్లు,అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, ఏ ఐ సి టి యు రాష్ట్ర నాయకులు జాటోత్ బిచ్చ నాయక్, దడువాయి సంఘం నాయకులు అంగోతు మంగీలాల్, ఐఎఫ్ టి యు హమాలీ యూనియన్ కార్యదర్శి బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30

పట్టణ కేంద్రంలోని శారదా హైస్కూల్ 2005-06 బ్యాచ్ పదవ తరగతికి చెందిన 95 మంది పూర్వ విద్యార్థినీవిద్యార్థులు 15 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం ఆదివారం ఉదయం తొర్రూర్ కంటాయపాలెం రోడ్డు శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం లో ఏర్పాటు చేశారు.పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ 18సంవత్సరాల నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసు కుంటూ ఆనందంగా గడిపారు.చిన్ననాటి నాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, ప్రధానోపాధ్యాయులు తమ్మెర శారద, కరస్పాండెంట్ తమ్మెర లక్ష్మినరసింహారావు, ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు సిహెచ్. శ్రీనివాస్,జగన్,బి.శ్రీనివాస్,తిరుపతి రెడ్డి , దస్తగిరి, గణేష్,నూజూరుద్దీన్,యాదవ రెడ్డి,సంజీవ రెడ్డి,కరుణ శ్రీ, విమల,లక్ష్మి, ప్రేమలత, ఆనాటి జ్ఞాపకాలను విద్యార్థులకు గుర్తు చేశారు. ఆనాటి ఉపాధ్యాయునీ ఉపాధ్యా యులను శాలువతో ఘనంగా సత్కరించి నమస్క రిస్తూ గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అని గురువుల పాదాలు తాకి ఆశీస్సులు స్వీకరించారు.సుమారు 95 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి.ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తిఉద్యోగాలు,కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు.ఆవరణ మొత్తం ఒక పండగ వాతావరణం నెలకొంది. గురువులు కూడా భావి జీవితాన్ని ఉద్దేశించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు పిల్లలందర్నీ దీవించడం జరిగింది. సాయంత్రం వరకు తోటి స్నేహితుల పిల్లలతో ఆటపాటలతో గడిపారు. ఇక నుంచి చరవాణిలో ఒకరికొకరు సహాయసహా కారాలు అందించుకోవాలని ఒకరికొకరు ఫోన్ నంబర్లు ఇచ్చిపుచ్చుకున్నారు. మధుర జ్ఞాపకాలను తమ మొబైల్ ఫోన్లో ఫోటోల,వీడియోల రూపంలో బంధించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు, చిన్నారు లు తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండలో జరిగే సిపిఐ శత వార్షికోత్సవ ప్రారంభ సభ వంద సంవత్సరాలు

## మొట్టమొదటి పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో జరుగుతున్న శతవార్షికోత్సవ ప్రారంభ బహిరంగ సభకు సిపిఐ నేతలు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం కంటే ముందు ఆవిర్భవించి నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు ఈ దేశంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అనగారిన ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు దేశంలో కార్మికుల కోసం అన్ని వర్గాల ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనునిత్యం టు ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు ఈ సందర్భంగా 99వ ఆవిర్వ దినోత్సవాలు పూర్తిచేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు జిల్లా నుండి సిపిఐ నేతలు బయలుదేరి వెళ్ళామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,సాయి రెడ్డి నరసింహారెడ్డి, వీరన్న, మంగళపల్లి మల్లయ్య, యాకయ్య, బొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# సోమావతి అమావాస్య ప్రశస్తమైనది

## వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి, అన్నప్రసాదాన్ని ప్రారంభించిన జంపన ప్రతాప్‌లి.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 30:

సోమావతి అమావాస్య పురష్కరించుకొని న్యూ బోయిన్ పల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, జయ నగర్ చౌరస్తా లోని నల్ల పోచమ్మ ఆలయం, చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజలు. అన్నదాన కార్యక్రమనికి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. సోమవారం వచ్చిన అమావాస్య సోమావతి అమావాస్య అని ఆలయాల్లో దేవుళ్ళకు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే కష్టాలు తొలగిపోతాయని అన్నారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా, శ్రీదేవి నల్ల పోచమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు దుర్గయ్య, పుట్టి నరసింహ, రామారావు, అజిత్, ప్రేమ్ ముదిరాజ్, నల్ల పోచమ్మ ఆలయ నిర్వాహకులు నరేందర్, జహంగీర్ గౌడ్, రాము గౌడ్, శశిధర్ గౌడ్, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు జాజుల విజయలక్ష్మి విఠల్ రావు, జాజుల క్రాంతి, గాజుల సాయి తదితరులు పాల్గొన్నారు.